జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 30 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

## డాక్టర్ జీడి అంకుస్ చూపు సజీవం..



**నేత్రదానం తో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు**

**కుటుంబ సభ్యులను అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**

**నేత్రాలను సేకరించిన ఎల్ వి పి టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్**

*జమ్మికుంట, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:*

జమ్మికుంట పట్టణానికి చెందిన డాక్టర్ జీడి అంకుష్ గుండెపోటుతో ఆదివారం మృతి చెందగా డాక్టర్ సన్నిహితులు కిరణ్ సమాచారం మేరకు వంగల రమేష్, రావికంటి రాజు యోగ గురువు నరహరి అంకుస్ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహనకల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు

మిగతా 2 లో...

## మాయ... లేడీ..!



2 లో..

◆ కోనరావుపేట, ప్రజాజ్యోతి

**మహిళా సంఘాల సీసీగా పని చేస్తూ గ్రామంలోని పెద్ద మనిషికి ఏరా...?**

**25 లక్షల వరకు వసూలు, ఆపై వేధింపులు...**

**సీసీ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సింగిల్ విండో డైరెక్టర్...**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోనీ వెంకట్రావుపేట గ్రామ మహిళా సంఘాలపై ఏం.ఏస్ సీసీగా పనిచేసిన మూట రేణుక అదే గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్, పలుకుబడి కలిగిన వ్యక్తి పల్లం సత్తయ్య పై కన్నేసి అతనిని లోబరుచుకొని సుమారు 25 లక్షల వరకు వసూలు చేసి ఆపదనపు డబ్బుల కోసం వేధింపులకు పాల్పడగా శనివారం రోజున పల్లం సత్తయ్య కోనరావుపేట ఎస్సై కి మరణ వాంగ్మూలం రాసి గడ్డి మందు సేవించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు.



## అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉంటా...

**నిరుద్యోగులకు ఉద్యోగ రూపాకల్పనలో ముందుటా**

**మంచిర్యాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 29, (ప్రజాజ్యోతి)*

రాబోయే రోజుల్లో అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉండి నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో తన వంతుగా కృషి చేస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలో జిల్లాస్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రైవేటు ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు బ్యాంకు ఉద్యోగులు ఇన్సూరెన్స్ ఉద్యోగులు మెడికల్ రిప్రజెంటివ్స్, మైన్స్ లో పని చేసే పట్టభద్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్, ఎంటెక్ చదువుకున్న 70 శాతం మంది యువత సింగరేణి మైన్స్ లో పనిచేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలును

మిగతా 2 లో...

### రంగారావుపేట ఏరియాలో
## చిరుత సంచారం..?

– శునకాన్ని చంపిన చిరుత

– భయాందోళనలో ప్రాంత వాసులు





2 లో...



## సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం...

**వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం**

**జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:*

సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్నవేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆదివారం తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పలు పోలీస్ బృందాలతో పటిష్ట బందోబస్త్ మధ్య ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పోలీసుల అధ్వర్యంలో పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా

మిగతా 2 లో...

### రంగారావుపేట ఏరియాలో

# చిరుత సంచారం..?

**మెట్ పల్లి డిసెంబర్ 29,ప్రజాజ్యోతి:**

మెట్ పల్లి రూరల్ మండలంలోని రంగారావు పేట గ్రామ శివారు ప్రాంతాలలో చిరుత పులి సంచరిస్తుంది. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. చిరుత పులి ఎక్కడ తమ గ్రామాలవైపు వస్తుందో, ఎవరికి హాని తలబెడుతుందో అని ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని రంగారావు పేట గ్రామ సమీపాన గల ఓ ఫాం హౌస్ ఏరియాలో, ఆదివారం ఓ శునకాన్ని చంపి పీక్కు తిన్నట్టు, గ్రామస్థుడు రమేష్ కు ఆనవాళ్లు కనిపించాయి. వెంటనే అతను ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాడు. దీంతో, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సయ్యద్ సత్తర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని, చచ్చి పడి ఉన్న శునకాన్ని పరిశీలించాడు. అంతేగాక, చుట్టుపక్కల గల పరిసర ప్రాంతాలను సైతం పరిశీలించాడు. అక్కడ కాలి ముద్రలు కనబడడంతో దాన్ని సేకరించి, ఫోరెన్సిక్ ల్యాబుకు పంపారు. ఐతే, సోమవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్లు పద్మా రావు, చైతన్యశ్రీలు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించనున్నారు. ఐతే, కాలి ముద్రలను బట్టి చూస్తే కచ్చితంగా చిరుత పులి సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. ఎందుకైనా సరే, ఈ ప్రాంత ప్రజలు జాగ్రత్త వహించాలని పలువురు కోరుతున్నారు.

# డాక్టర్ జీడి అంకుస్ చూపు సజీవం..

(మొదటి పేజీ తరువాయి... )

మచ్చ గిరి నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ రాజేంద్ర ప్రసాద్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది. తాను మృతి చెందిన ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన మృతుడి భార్య కటుకూరి స్వరూప, కుమారుడు సందీప్, కూతుర్లు శిల్పా, రుతీష సహకరించిన వంగల రమేష్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు చిదురాల శ్రీనివాసు, చిటికెశి శివనందయ్య, కిరణ్ కు బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు..

# జగిత్యాలలో కిడ్నాప్ కలకలం



**జగిత్యాల టౌన్ డిసెంబర్ 29,ప్రజాజ్యోతి:**

జగిత్యాల కొత్త బస్టాండ్ సమీపంలో నటరాజ్ చౌరస్తా వద్ద 5 ఏళ్ల బాలికను గుర్తు తెలియని వ్యక్తి కిడ్నాప్ చేసేందుకు యత్నించాడు. పట్టణానికి చెందిన తల్లి తన కూతురితో అప్పుడే బస్సు దిగి ఆటో కోసం ఎదురు చూస్తుండగా కిడ్నాపర్ బాలికను ఎత్తుకుని పరార్ అవుతుండగా బాలిక తల్లి అరిచింది. స్థానికులు కిడ్నాపర్ ను అడ్డుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు. నిందితుడు ముస్తాబాద్ మండలం పోతుగల్ కు చెందిన నవీన్ గా అనుమానిస్తున్నారు.

# మాయ లేడి...





**కోనరావు పేట డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోనీ వెంకట్రావుపేట గ్రామ మహిళా సంఘాలపై ఎం.ఎస్ సీసీగా పనిచేసిన మూట రేణుక అదే గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్, పలుకుబడి కలిగిన వ్యక్తి పల్లం సత్తయ్య పై కన్నేసి అతనిని లోబరుచుకొని సుమారు 25 లక్షల వరకు వసూలు చేసి ఆపదనపు డబ్బుల కోసం వేధింపులకు పాల్పడగా శనివారం రోజున పల్లం సత్తయ్య కోనరావు పేట ఎస్సై కి మరణ వాంగ్మూలం రాసి గడ్డి మందు సేవించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గతంలో మండలంలోని ఆయా గ్రామాలలో సీసీగా పనిచేసిన మూట రేణుక, గ్రామంలో పెద్దమనిషిగా వ్యవహరించే పల్లం సత్తయ్యను శారీరకంగా లోబరుచుకొని తనతో గత ఎనిమిది సంవత్సరాలుగా వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తుంది, ఇదే అదునుగా భావించి అతని వద్దనున్న డబ్బులను కాజేయాలనుకుంది.దీనికి రేణుక తమ్ముడు అశోక్ కుమార్ కూడా ఆమెకు పూర్తిగా సహకరించాడు. పల్లం సత్తయ్య నుండి ఇప్పటికే 25 లక్షలు వసూలు చేసిందే కాక కరీంనగర్లో 40 లక్షలతో ఒక ఇల్లును కొని ఇవ్వాలని వేధించడం మొదలుపెట్టారు. ఇల్లు కొనియ్యని యెడల వారి ఇరువురి మధ్య ఉన్న వివాహేతర సంబంధాన్ని అందరికీ చెప్తామని బెదిరించారు. దీనితో చేసేదేం లేక పరువు పోతుందనే భయంతో మృతుడు పల్లం సత్తయ్య గడ్డి మందు తాగాడని,తన భర్త చావుకు కారణమైన రేణుక అశోక్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని సత్తయ్య భార్య మల్లవ్వ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు. కాగా మృతునికి ఒక కొడుకు కూతురు కలరు.

# అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉంటా...





(మొదటి పేజీ తరువాయి... )

తూచా తప్పకుండా అమలు చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50వేల ఉద్యోగాలు ఇచ్చిందని..ఈ ప్రక్రియ ఆరంభ శూరత్వం కాకుండా మిగతా నాలుగు సంవత్సరాలు కూడా అదే విధంగా ఉద్యోగ రూపకల్పనలో ముందుండాలని ఆకాంక్షించారు.నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని.. యాజమాన్యాలు మూడోసారి సమ్మె చేయడానికి పావులు కదుపుతున్నారని అన్నారు. గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రతతో కూడిన (మినిమం పే స్కేల్ ) అమలుతో పాటు వారి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మె చేస్తున్నారని ఉట్నూర్ లో ఐటీడీఏ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి ఎస్ఎస్ఏ,ఐ టి డి ఎ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సమ్మెలు మంచి పరిణామం కాదని ప్రభుత్వం వెంటనే చొరవతీసుకొని కస్తూర్బా టీచర్ల సమ్మె విరమించి విధుల్లో హాజరయ్యే విధంగా ఏదైనా హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అన్ని గ్రంధాలయాలు మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషిచేస్తారని అన్నారు.బీసీ ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్లో ఫుల్ టైం ఎంప్లాయిస్ మరియు ట్రైనర్స్ ను నియమించి నిరంతరం ట్రైనింగ్ ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. వివిన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో 450 మంది బిఈడి పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి యువకులకు టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.రాబోయే పట్టణ భద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

(మొదటి పేజీ తరువాయి... )

డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**పోలీసుల సూచనలు నిబంధనలు....**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్ కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ గారు ప్రజలకు సూచించారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# విద్యార్థులకు అంబేద్కర్ సాహిత్య జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ

**సుల్తానాబాద్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ సాహిత్యజీవిత చరిత్ర పుస్తకాలను ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు సంకనపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పలువురు సంఘం నాయకులు హాజరై అంబేద్కర్ సాహిత్యజీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకఅధ్యక్షులులింగమల్లశంకరయ్యమాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పై అవగాహన ఉండాలన్న ఉద్దేశంతో అన్నిగ్రామాలలో అంబేద్కర్ సాహిత్య జీవిత చరిత్ర పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మామిడిపల్లి బాపయ్య, ఆసంపల్లి వాసు, బచ్చలి రాజయ్య,కోటగిరి పాపయ్య,న్యాతరి ప్రభాకర్, సంకనపల్లి లక్ష్మణ్, తిప్పారపు దయాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితచరిత్రసాహిత్యపుస్తకాలను పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని గ్రామ గ్రామాన పంపిణీ చేస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తామన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా అన్ని వర్గాలకు సంబంధించిన మహోన్నత గొప్ప నాయకుడని, కానీ కులాలకు పరిమితం చేస్తూ అంబేద్కర్ను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రైతు విభాగం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా సంకనపల్లి లక్ష్మణ్ నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య, కాలేశ్వరం జోన్ అధ్యక్షులు బచ్చలి రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు న్యాతరి ప్రభాకర్, ఆసం పల్లి వాసు, మాజీ ఎంపిటిసి సభ్యులు తిప్పారపు దయాకర్, కోటగిరి పాపయ్య,మాజీ వార్డు సభ్యులు ఆరెపల్లి ఇలా రావు, నాయకులు టీఎస్ ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షులుచిలుక రాజేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం బీసీ హాస్టల్ అధ్యక్షునిగా అన్వేష్, ప్రధానకార్యదర్శిగా శివకుమార్,ఎస్సీ హాస్టల్ అధ్యక్షునిగా పెద్దివంశీ,ప్రధాన కార్యదర్శి వినయ్ ఎన్నికయ్యారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచినకార్పొరేటర్ కోలగని శ్రీనివాస్



**కరీంనగర్,డిసెంబర్ 29, ప్రజాజ్యోతి,**

కరీంనగర్ నగరపాలకసంస్థ ఒకటో డివిజన్ తీగలగుటపల్లి పరిధిలోని అంబేద్కర్ నగర్ నివాసి జంగాపల్లి శంకర్ ఇల్లు ( రేకుల షెడ్డు ) శనివారం అగ్నిప్రమాదానికి గురైంది. ప్రమాదంలో ఇంట్లోని నిత్యవసర వస్తువులు విద్యుత్ పరికరాలు మొత్తం కాలిపోయాయి.స్థానిక ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ బాధితులకు అండగా నిలిచి, తన సొంత ఖర్చులతో ఆ నిరుపేద కుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులు , విద్యుత్ సామాగ్రిని అందించారు.

# అపర భద్రాద్రి కి కోటి తలంబ్రాలకు వడ్లు అందజేత

**ఇల్లందకుంట, డిసెంబర్29,ప్రజాజ్యోతి:**



ఇల్లందకుంట మండలకేంద్రంలోని అపరభద్రాద్రిశ్రీసీతారామచంద్రస్వామిదేవస్థానంకుశ్రీరామదాసుభక్తమండలిరామదాసు తిరుపతి ఆధ్వర్యంలో కోటి తలంబ్రాలు అందజేశారు..జయశంకర్ జిల్లా అడవి చెల్పూర్ గ్రామానికి చెందిన రామదాసుతిరుపతిస్వయంగావరిపంటపండించినవడ్లనువివిధపూజకార్యక్రమాలు నిర్వహించి శ్రీరామనవమి కి శ్రీ సీతారాముల కల్యాణానికి గోటితో ఓలువడానికి ఇల్లందకుంట ఆలయంలో అధికారులకు అందజేశారు..ఇలా గత ఎనిమిది సంవత్సరాలు గా భద్రాచలం,ఇల్లందకుంట శ్రీ సీతారాముల ఆలయంలో అందజేస్తున్నట్లు తెలిపారు..వచ్చిన తలంబ్రాల వడ్లను జమ్మికుంట కు చెందిన శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి వారికి అందించారు... ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి అర్చకుల, సిబ్బంది, సేవా సమితి భక్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యం.. ఒంటరితనం.. జీవితంపై విరక్తి.. వివాహిత ఆత్మహత్య

**చొప్పదండి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**



చొప్పదండి పట్టణం బీసీ కాలనీకి చెందినసుంకేపల్లిశంకరమ్మ(51)అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అనూష తెలిపారు. ఈమెకు ఒక కుమారుడు, ఒక కూతురు కాగా ఇరువురికి వివాహాలు అయ్యాయి. కొడుకు కరీంనగర్ లో ఉద్యోగం చేస్తున్నాడని, కూతురు గోదావరిఖనిలో ఉంటుందని ఎస్సై వివరించారు. మృతురాలి భర్త శంకరెయ్య కూడా కరీంనగర్లో కొడుకు వద్ద ఉంటూ ఒక హాస్టల్లో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడని, శంకరమ్మ ఒక్కతే చొప్పదండిలో ఉంటుందని పేర్కొన్నారు. ఒంటరితనంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తోడవడంతో జీవితం పైన విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సా యంత్రం ఇంటికి తన కొడుకు సంతోష్, అతని బావమరిది రాజ్ కుమార్ వచ్చి చూడగా ఇంటిలో తలుపులు మూసి ఉన్నవి. తన తల్లిని ఎంత పిలిచినా కూడా తలుపులు తీయకపోయేసరికి అనుమానంతో కిటికీలో నుండి చూడగా రేకుల షెడ్డు రాడుకి చీరతో ఆత్మహత్య చేసుకున్న తన తల్లిని చూసి పోలీసులకు సమాచారం అందించాడు. మృతురాలి కుమారుడు సుంకేపల్లి సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# హన్మకొండలో సీఎం కప్ హ్యాండ్బాల్ స్టేట్ టోర్నమెంట్

## బ్రాంజ్ మెడల్ సాధించిన కరీంనగర్ జిల్లా జట్టు

**కరీంనగర్ టౌన్,డిసెంబర్ 29,ప్రజాజ్యోతి,**



హనుమకొండలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవెల్ సీఎం కప్ హ్యాండ్బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాయ్స్ టీం బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి వీర్ల వెంకటేశ్వర్ రావు,బాసరవేణి లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా వారు హనుమకొండలో ఈనెల 27నుండి 29 వరకు జరిగిన జూనియర్స్ బాయ్స్,గర్ల్స్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లొ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాయ్స్ టీం బ్రాంజ్ మెడల్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,గెలుపొందిన జట్టును వైఎస్ఓ శ్రీనివాస్,ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్,జనార్ధన్,ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్,రమణ రావు,ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్,కోచ్ మూల వెంకటేష్,ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ సంఘ బాధ్యులు పెద్దపల్లి కన్వీనర్ సురేందర్,సిరిసిల్ల కృష్ణహరి,జగిత్యాల కన్వీనర్ పెద్దబోయినశ్రీనివాస్,ప్రేమ్,విద్యాసాగర్ సీనియర్ క్రీడాకారులు అభినందించారు,

# సైదాపూర్ మండల విలేకరుల సమస్యలు పరిష్కారం చేయాలి

**సైదాపూర్,డిసెంబర్29 ప్రజాజ్యోతి**



సైదాపూర్ మండలంలో పనిచేస్తున్న విలేకరులకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేవని టీయూడబ్ల్యూజే–ఐజేయూ ఈసీ మెంబర్ సారబుడ్ల రాజిరెడ్డి తన ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం కరీంనగర్ ప్రెస్ భవనంలో కరీంనగర్ ఈసీ తొలి సమావేశం అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈసీ సమావేశంలో పాల్గొన్న ఈసీ మెంబర్ సారబుడ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుండి ఇప్పటివరకు సైదాపూర్ మండల విలేకరులు ఎలాంటి లబ్ధి పొందలేదని తన ఆవేదన సభా దృష్టికి తీసుకెళ్లారు.సైదాపూర్ మండలం హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉన్నందున కరీంనగర్ జిల్లా,సిద్దిపేట జిల్లా,హనుమకొండ జిల్లా పరిధిలో ఉన్నందున మాకు హుజురాబాద్ కానీ హుస్నాబాద్ లోనైనా ఇంటి స్థలం ఇప్పించాలని రాష్ట్ర,జిల్లా సంఘం నాయకులు సైదాపూర్ మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలని సారబుడ్ల రాజిరెడ్డి కోరారు.టీయూడబ్ల్యూజే–ఐజేయూఅధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్,కార్యదర్శి కే.చంద్రశేఖర్, జాతీయ కార్యవర్గ సభ్యులు శేఖర్, రాష్ట్ర హెల్త్ కమిటీ బల్మూరి విజయసింహారావు,జే.మారూతి, నర్సింగోజు మహేంద్ర చారీ, కార్యవర్గ సభ్యులు,తదితర మండలాల విలేకరులు పాల్గొన్నారు.

# శాలపల్లి లో ఘనంగా నేతన్న విగ్రహ ప్రథమ వార్షికోత్సవం

**జమ్మికుంట,డిసెంబర్ 29,ప్రజాజ్యోతి:**





హుజురాబాద్ మండలంలోని శాలపల్లి గ్రామానికి చెందిన శ్రీ భక్త మార్కండేయపద్మశాలిసంఘంఅధ్యక్షులు వేముల రమేష్ ఆధ్వర్యంలో పద్మశాలి నేతన్న విగ్రహ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పద్మశాలి సభ్యులు విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా పద్మశాలి కుల బాంధవులను ఉద్దేశించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులుగా హాజరైన టిఆర్పిఎస్ జిల్లా కో కన్వీనర్ చిలుక మారి శ్రీనివాస్ హుజరాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ , చెల్పూర్ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు సమ్మయ్య, రంగాపూర్ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొక్కుల సమ్మయ్య పద్మశాలి చేనేత సహకార సంఘం గౌరవ సభ్యులు గుండేటి దేవయ్య, తో పాటు కుల బంధువులను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హుజూరాబాద్ మండలం పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ శాలపల్లి గ్రామ కుల బంధువులు ఏకతాటిపైకి వచ్చి ఇలాంటి నేతన్న విగ్రహాన్ని నెలకొల్పడం ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు.

## సుందరేశ్వర స్వామికి ఫలపంచామృతాభిషేకం



**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 28, ప్రజాజ్యోతి,**

మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో భోలాశంకరుడైన సందరేశ్వర స్వామి వారలకు విశేష అభిషేకం,ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ వైభవంగా నిర్వహించారు.ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు,భక్తులు పాల్గోన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చొప్పదండి, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి ):**

చొప్పదండి మండలం గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1991 – 92 విద్యాసంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్మాచలం వెంకటరంగయ్య, ఉపాధ్యాయులు విష్ణు ప్రకాష్, అశోక్ రెడ్డి, రంగాచార్యులు హాజరుకాగా, పూర్వ విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. తమ గురువులు నేర్పిన బోధన తమకు ఆదర్శంగా నిలిచిందని పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 91 – 92 పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీఎమ్మెల్యే

**సైదాపూర్ ప్రజా జ్యోతి డిసెంబర్ 29**

మండలం లోని అకునూర్ గ్రామంలో కొల్ల శంకర్ రెడ్డి( మాజీ సర్పంచ్ ). రాజీ రెడీ సీనియర్ నాయకులు గారి తల్లి కొల్ల జోగవ్వ గారు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసన సభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ గారు .అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ప్రజా ప్రతినిధుల మా జీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి వెంట ఉన్నారు



# కరీంనగర్ లో కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటన

### కార్యకర్తలతో కలిసి మన్ కి బాత్ వీక్షించిన బండి

**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి**



కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ లో ఆదివారం బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటించారు,గ్రామంలోని బిజెపి నేతలు దాది సుధాకర్,సాయవేని సదానందం,దళిత మోర్చ నాయకులు గాలిపెల్లి.నారాయణ ఇళ్లలో జరిగిన శుభ కార్య కార్యక్రమాలకు హాజరయ్యారు.అలాగే ఇటీవల గ్రామంలో ప్రతిష్టాపన చేసిన భీరయ్యా,మహంకాళి మాత దేవాలయాన్ని దర్శించారు.అనంతరం కార్యకర్తలతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మండల అధ్యక్షులుమాడిశెట్టి సంతోష్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల.శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి పాశం తిరుపతి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింధం.అశోక్,కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రమణ రెడ్డి,కుల సంఘాల నాయకులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే రౌడీ షీట్లు

### ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు: సిఐ నిరంజన్ రెడ్డి

**మెట్ పల్లి, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి :**

పట్టణ సర్కిల్ పరిధిలో గల ప్రతి ఒక్కరికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మెట్ పల్లి సిఐ. నిరంజన్ రెడ్డి. రాబోయే నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరు సంబరంగా జరుపుకోవాలని పట్టణ సీఐ సూచించారు. డిసెంబర్ 31 రోజున, నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకునే వాళ్లు, చట్టాన్ని అతిక్రమిస్తే వారిని రౌడీ షిటర్లుగా గుర్తించి కేసులు నమోదు చేస్తామని సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం సర్కిల్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. డిసెంబర్ 31 రాత్రి రోడ్లపైన కేకులు కట్ చేయడం, బాణాసంచాలు పేల్చడం చట్టరీత్య నేరమని తెలిపారు. ఒక్కసారి రౌడీ షీటర్లుగా కేసులు నమోదైతే, చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు అంటున్న పోలీసులు .ప్రతి ఒక్కరు నూతన సంవత్సరాన్ని కుటుంబ సమేతంగా జరుపుకోవాలని సిఐ నిరంజన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రాహింపట్నం ఎస్సైలు కిరణ్ కుమార్, రాజు, అనిల్ లు పాల్గొన్నారు.



## ఎన్నికైన కార్యవర్గమునకు ప్రమాణ స్వీకారం

**ప్రజా జ్యోతి:జగిత్యాల, డిసెంబర్ 29**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని పద్మశాలి యువజన సంఘం ఇటీవల ఎన్నికైన యువజన సంఘం కార్యవర్గమునకు ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యువజన సంఘం నూతన అధ్యక్షులు మోర గణేష్, ఉపాధ్యక్షులు నామని శేఖర్, ప్రధాన కార్యదర్శి మోర శివకుమార్, కోశాధికారి నామని లక్ష్మీ నరసయ్య, భోగ నరసయ్య, నామని సుమన్ మిట్టపల్లి రవీందర్, పొట్ట వత్తిని నాగభూషణం, అనుమల్ల మల్లేశం, మోర వెంకటేశ్వర్లు, బాలే శ్రీనివాస్, చిలివేరి గంగారం తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదు

**– కోరుట్ల సర్కిల్ ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**– అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**– కోరుట్ల సీఐ సురేష్ బాబు**

**కోరుట్ల డిసెంబర్ 29 ప్రజాజ్యోతి**



నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కో రుట్ల సిఐ సురేష్ బాబు పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ మైనర్లకి వాహనాలు ఇస్తే వాహన యజమానులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31 మద్యంమత్తులో వాహనాలు నడిపితే ఎవరిని ఉపేక్షించేది లేదని చట్టానికి ఎవరైనా ఒకటేనని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా చిన్నపాటి తొందరపాటు నిర్ణయాల వల్ల కుటుంబాలకి తీరని లోటు మిగుల్చకుండా పండగ వాతావరణాన్ని జరుపుకోవాలని సూచించారు. ఏడాదిలో చివరి రోజు డిసెంబర్ 31 అంతేకానీ అది ఏదో యుద్ధం లాగా ఊహించుకోకుండా గడిచిపోయిన జ్ఞాపకాలను మరిచి రాబోతున్న మంచి రోజులను ఊహించుకుంటూ నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా అవాంఛనీయ సంఘటనాలకు పాలు పడితే వారి పైన కఠిన చర్యలు తప్పవన్నారు. డిసెంబర్ 31 రాత్రి సమయంలో కేక్ కటింగ్ లను కుటుంబ సమేతంగా మాత్రమే జరుపుకునే విధంగా చూసుకోవాలని కోరారు.

## భోలా శంకరుడికి మహా రుద్రాభిషేకం



**ప్రజా జ్యోతి: జగిత్యాల డిసెంబర్ 29**

రాయికల్ మండలం, అల్లీపూర్ గ్రామంవేకువ జామునే లేచి స్నానం చేసి పట్టు వస్త్రాలు ధరించి అల్లిపూర్ లో కొలువైన రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు కూర్చొని మనసుతో రెండు చేతులు జోడించి శివ శివ శివ శివ అని స్మరించుకుంటూ ఈ సంవత్సరమైనా కష్టాల నుండి కాపాడవయ్యా అని శివయ్యను వేడుకుంటున్నారు. విశేషమైన పూజలు చేసి మహా రుద్రాభిషేకం చేసి తదనంతరం హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో భక్తులు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఫౌండర్ చైర్మన్, ఆలయ అర్చకులు , భజన మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపి, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితకంటిశస్త్రచికిత్సలు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి:**

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 12 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి గౌడ్,మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,కోలగాని సత్యం,రంగు మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు





**కోరుట్ల డిసెంబర్ 29 ప్రజాజ్యోతి**

కోరుట్ల మండలంలోని వెంకటపూర్ గ్రామాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించారు గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన కృష్ణారావు పల్లె ప్రకృతి వనంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నదని వెంటనే శుభ్రపరిచలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు ముఖ్యంగా మహిళలు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కృష్ణారావును కోరారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మహిళలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించేలా చూస్తామని ప్రభుత్వ పథకాలన్నీ కూడా నిజమైన పేదలకు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బోయినపల్లి సత్యనారాయణ రావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నేమురి భూమయ్య,రమేష్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజన్ వేతనాలపై అనుమానాలు

**కోరుట్ల డిసెంబర్ 29 ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు సంబంధించి తాజాగా కీలక అంశం చర్చకుదారితీసింది.ఇమామ్ లు,మౌజన్ లకునాలుగునెలలవేతనాలువారి అకౌంట్లలో డిసెంబర్ 21 నాడు జమ చేశారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై ముస్లిం సామాజిక వర్గంలోని కొంతమంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే, వాస్తవానికి ఇప్పటి వరకు సంబంధిత డబ్బులు తమ ఖాతాలకు చేరలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ అంశంపై యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ స్పందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రభుత్వం ముస్లింలకు ప్రత్యేకంగా ఏ సహాయం చేయడం లేదు. వక్ఫ్ ఆస్తులు మరియు ముస్లింల పన్నుల ద్వారానే ముస్లిం మైనారిటీలను మద్దతు ఇస్తున్నట్లు నటిస్తోంది. ఈ ఏడాది మైనారిటీల కోసం బడ్జెట్ లో రూ. 3003 కోట్లు కేటాయించినప్పటికీ, ఈ మొత్తాన్ని ఎక్కడా సమర్థవంతంగా ఉపయోగించలేదని స్పష్టంగా కనిపిస్తోంది. సబ్ ప్లాన్ పేరుతో మాటలు చెబుతున్న ప్రభుత్వానికి, కార్యాచరణ మాత్రం లేదు," అని అన్నారు.ప్రభుత్వం మాటలకే పరిమితం "ప్రభుత్వం చిన్న చిన్న వ్యాపారాలు చేయడానికి మైనారిటీలకు లోన్ లు ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు ఆ హామీలను అమలు చేయలేదు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన, మైనారిటీల అభివృద్ధికి ఎలాంటి కార్యక్రమాలు చేయడం లేదు. ఇది కేవలం మాటల ప్రభుత్వం," అని మహమ్మద్ ముజాహిద్ వ్యాఖ్యానించారు.



# మెగా ఉచిత వైద్య శిబిరం



**కోరుట్ల డిసెంబర్ 29 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో విలీనమైనఎకిన్ పుర్ గ్రామంలో స్వేచ్ఛ సాహిత సామాజిక సేవాసంస్థసౌజన్యంతో సురేఖనర్సింగ్ హోమ్ వారిచేడాక్టర్ఎం.సోమేశ్వర్ఎండి జనరల్ ఫిజీషియన్, డాక్టర్ ఎం.శ్రీకాంత్ ఎం.ఎస్ యూరోజలిస్టు, వారిచే దాదాపు 100 మంది కి ఉచిత వైద్య శిబిరాన్ని వచ్చినవారికి వైద్య పరీక్షలు చేసి ఉచితముగ మందులు పంపిణీ చేశారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అబినందించగల విషమాలని వచ్చిన వక్తలు కొనియడారు. వ్యవస్థాపక అధ్యక్షులు రాసభూమయ్య, ఉపాధ్యక్షులు రుద్రనాగరాజు, కాశిరెడ్డి మోహన్ రెడ్డి మాజీ ఎంపిటిసి, అరికంటి సాగర సింగిల్ విండో డైరెక్టర్, అంబటి కర్ణాకర్.. చిట్యాల శంకర్, కట్కం పురుషోత్తం, బద్దిమురళి, కొక్కులశ్రీనివాస్, చిట్యాల జలెంధర్ పాల్గొన్నారు.

# సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు

**జగిత్యాల టౌన్, డిసెంబర్29, ప్రజా జ్యోతి:**



జగిత్యాలపట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ కి చెందిన 10 వ విద్యార్థి తౌహిద్ , 9 వ తరగతి విద్యార్థిని అనూహ్యలు మహబూబ్ నగర్ లో డిసెంబర్ 31 ,2024 నుండి జనవరి 2 , 2025 వరకు జరిగే సిఎం కప్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.అదే విధంగా 9 వ తరగతి విద్యార్థి ఎత్తేశ్యముద్దీన్ తెలంగాణా స్పోర్ట్స్ స్కూల్ హకింపేట్ లో జరిగే సిఎం కప్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు . ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ విద్యార్థులను అభినందించి ,రాష్ట్రస్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా పంచదశ ఆవరణ పూజతో హారతి మంత్రపుష్పం

**ధర్మపురి (డిసెంబర్29 )ప్రజా జ్యోతి :**

మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్షి నరసింహ స్వామి అనుబంద దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో మహాలింగార్చన కార్యక్రమం పంచదశ ఆవరణపూజతో ,హారతి మంత్రపుష్పం కార్యక్రమంలతో అత్యంత వైభవంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ , అర్చకులు బొజ్జ సంపత్ కుమార్ ,రాజగోపాల్ ,ద్యావళ్ల విశ్వనాథ శర్మ ,సాయికుమార్, స్థానిక వేదపండితులు పెండ్యాల చంద్రశేఖర శర్మ , రాజేష్ శర్మ , కాకెరి రాఘవ శర్మ,మధు శంకర్ శర్మ పాల్గొన్నారు.



# పల్లె క్రాంతి రాజుకు డాక్టరేట్ పట్టా

**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 29,ప్రజాజ్యోతి**



శాతవాహన విశ్వవిద్యాలయం ఫార్మసీకళాశాలసహాయఆచార్యులు పల్లె క్రాంతి రాజు డాక్టరేట్ పట్టా సాధించారు,హైదరాబాదు లోని జెఎన్టీయూ ఆచార్యులు జి కృష్ణ మోహన్ పర్యవేక్షణలో ఎఫెక్ట్ ఆఫ్ మొమోర్డికా చారన్షియా ఆన్ ఫార్మకొకైనెటిక్స్ అండ్ ఫార్మాకోడైనమిక్స్ ఆఫ్ ఓరల్ హైపో గ్లెసిమిక్ డ్రగ్స్ ఇన్ డయాబెటిక్ ర్యాట్స్ అనే అంశం పై పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా లభించింది.క్రాంతి రాజు గత 11 సంవత్సరాలుగా శాతవాహన విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలలో సహాయ ఆచార్యుడిగా పని చేస్తూ విద్యార్థులకు పలు పోటీ పరీక్షలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.పీహెచ్డీ డిగ్రీ పొందిన క్రాంతి రాజును శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యు ఉమేశ్ కుమార్,రిజిస్ట్రార్ ఆచార్య యం వరప్రసాద్,అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై కిషోర్, ఫార్మసీ ప్రిన్సిపల్ డా కె శ్రీశైలం,విశ్వవిద్యాలయ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# అజరుద్దీన్ జన్మదిన వేడుకలు



**కోరుట్ల డిసెంబర్ 29 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణానికి చెందిన వ్యాపారావేత్త స్వర్గీయ ముహమ్మద్ అమీనుద్దీన్ కుమారుడు సమాజిక కార్యకర్త పేద ప్రజల ఆశ జ్యోతి, ఆపన్నహస్తుడు, అజరుద్దీన్ జన్మదిన వేడుకలు కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అజార్ భాయ్ వృత్తి రీత్యా రియల్ ఎస్టేట్ లో ముందుకు సాగుతున్నారు.ఇట్టి జన్మదిన వేడుకల్లో ప్రముఖులు వ్యాపారావేత్తలు సమాజిక కార్యకర్తలు అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు.అజరుద్దీన్ మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒకరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపుతు తనపై ప్రేమ ఆప్యాయత అభిమానం ఎల్లపుడు ఇలానే ఉండాలని కోరారు. జన్మదిన వేడుకల్లో మిత్ర బృందం, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణం లో వేడుకలు జరుపుకోండి

- మైనార్లకి వాహనాలు ఇస్తే వాహన యజమాని పై కేసులు తప్పవు
- అవంచానియా సంఘటనలకి తవియ్యకండి
- చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు
- మల్లాపూర్ ఎస్ఐ కసనా రాజు

**మల్లాపూర్ డిసెంబర్ 29,ప్రజాజ్యోతి:**



నూతనసంవత్సరా వేడుకలను ఎలాంటి అవంచానియా సంఘటనలు తవియ్యకుండా ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని మల్లాపూర్ ఎస్ఐ కసనా రాజు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మల్లాపూర్ మండల పరిధిలో గల ప్రతి ఒక్కరికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని చిన్నపాటి తొందరపాటు నిర్ణయాలు తిసుకోకుండా ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు.డిసెంబర్ 31 రోజున,నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకునే వాళ్లు, చట్టాన్ని అతిక్రమి స్తే, వారిపై కటిన చార్యలు తీసుకుంటామని సున్నితంగా హెచ్చరించారు.డిసెంబర్ 31 రాత్రి రోడ్లపైన కేకులు కట్ చేయడం,బాణాసంచాలు పేల్చడం చట్టరీత్య నేరమని ఆయన తెలిపారు. ఒక్కసారి కేసులు నమోదైతే చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇదిలావుంటే, మద్యం సేవించి డ్రై వింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు వాహనం నడిపితే వా హనం ఇచ్చిన వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణం లో నూతన సంవత్సరాన్ని కుటుంబ సమేతంగా జరుపుకోవాలని సూచించారు.

## జగిత్యాల లేడీస్ ఎంపోరియం యూనియన్ ప్రమాణ స్వీకారం



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి:**

జగిత్యాల లేడిస్ ఎంపోరియం యూనియన్ అసోసియేసన్ నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వికారం ఛేసిన దీటి అంజయ్య పటేల్ స్ధానిక చాంబర్ ఆఫ్ కామర్స్ నందు ప్రమాణస్వికార కార్యక్రమం ను ఘణంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అథితి గా హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, వైస్ చైర్మేన్ గోలి శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శీ ఫెద్ది శ్రీనివాస్, కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, చుక్క నవీన్, కిరాణ సంఘం అధ్యక్షులు శీల శ్రీనివాస్, మెడికల్ షాప్ సంఘం అధ్యక్షులు హరి ప్రభాకర్, హోల్ సేల్ షాప్ సంఘం అధ్యక్షులు ఊటూరి నవీన్, లేడిస్ ఎంపోరియం సంఘం కార్యవర్గ ప్రమాణ స్వికారంలో అధ్యక్షులుగా దీటి అంజయ్య పటేల్, ప్రదాన కార్యదర్శి ఊటూరి శ్రీధర్, కోశాదికారి నీలి వేణు మాధవ్, జాయింట్ సెకరటరి అజీజ్ నూరి, గౌరవ అధ్యక్షులు కొత్త పెల్లి నాగభూషణం, ములస్తం మల్లికార్జన్, కోట శ్రీనివాస్, గౌరవ సలహాదారులు ఉప్పునీటి గంగాధర్, ఎస్ ఆంజనేయులు, ఏ సత్యనారయణ, జితేంద్ర కుమార్, చిన్నారెడ్డి, ఉపాధ్యక్షులు వనమాల రవి, కొత్తపెల్లి అశ్విన్, కొక్కల రమేష్, ఖాందేశ్ శ్రీనివాస్, యంకైలా సపతి, చుక్క వేణు, శేరు సంజీవ్, శ్రీమంజరి, ఆర్గనైజింగ్ కార్యదర్శు లు బి ఓంక్రాంత్, బి శ్రీనివాస్, దీటి లక్ష్మణ్, డైరెక్టర్లు, సంఘ సభ్యులు, హోల్ సే ల్ వ్యాపారస్తులు, ప్రజా ప్రతి నిదులు, నాయకులు పాత్రికేయులు, పాల్గోన్నారు.

## పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు

**జగిత్యాల క్రైం డిసెంబర్ 29 ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని బాంబే షాపింగ్ మాల్ పక్కన గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న సిబ్బంది పై ఈనెల 27 తేదీ రాత్రి దాడి చేస్తున్నారనే సమాచారం పై అక్కడికి వెళ్ళిన బ్లూ కొల్ట్ సిబ్బంది అయిన కానిస్టేబుళ్లు లు రాకేశ్ మరియు హోమ్ గార్డ్ విజయ్ కుమార్ లు అక్కడికి వెళ్ళగా వారి పైదురుసుగా ప్రవర్తించి మరియు బంక్ సిబ్బంది పై దాడి చేసిన నిందితులైన బోతుకాని శేఖర్, తుమ్మల గంగారం ల పై రెండు కేసులు నమోదు చేయనడం జరిగింది, అవి బంక్ సిబ్బంది దాడి కేసు ఒకటి ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటం కం కలిగించి వారిపై కూడా దాడి చేసిన మరో కేసు ఇట్టి సంఘటన పై ఎటువంటి రా జకీయ ఒత్తిడిలకు తావు లేకుండా నేరం చేసిన పైన తెలిపిన నింధితులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇట్టి సంఘటన పై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ఎవరు నమ్మవద్దని, ఎవరైన వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేస్తే వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును.

# జగిత్యాల జిల్లా TPUS క్యాలెండర్ ఆవిష్కరణ









**జగిత్యాల, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి:**

2025 సంవత్సరం గాను నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎం ల్ ఎ క్యాంప్ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బాధ్యులు ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలను ఎం ఎల్ ఏ దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు ఏం ల్ ఏ డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ 317 GO విషయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం గత రెండు సంవత్సరాల నుండి పోరాడుతూ ప్రాతినిధ్యం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి, నా దృష్టికి తీసుకు రావడం జరిగింది. ప్రభుత్వం సమస్య సాధనకై ముందుకు వెళ్లడం జరుగుతుంది ఉపాధ్యాయ ఉద్యోగ ఆర్థికమైన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని తెలిపారు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS) జాతీయ భావజాలంతో, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా క్యాలెండర్ రూపొందించారని, గత 20 సంవత్సరాలు నాకు సంఘంతో సంఘ సభ్యులతో అవి నా బావ సంబంధం కలిగి ఉన్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు బోనగిరి దేవయ్య ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ప్రసాదరావు రాష్ట్ర బాధ్యులు v. నరేందర్ రావు v. రాజశేఖర్ రొట్టె శ్రీనివాస్ ఈ రాజేంద్రప్రసాద్ డాక్టర్ ప్రవీణ్ చంద్ర పద్మాలయ దంత వైద్యులు, మల్యాల ఏం ఈ ఓ జయసింహారావు జిల్లా బాధ్యులు, 20 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంఘ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జన స్రవంతిలో కలిసి ఆనందమైన జీవితం గడపాలి

**– మెట్ పల్లి డీఎస్పీ రాములు**





**కోరుట్ల డిసెంబర్ 29, ప్రజాజ్యోతి**

దళన్ని విడిచి జన స్రవంతిలో కలిసి ఆనందమైన జీవితం గడపాలని డీఎస్పీ రాములు పేర్కొన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా కోరుట్ల పట్టణానికి చెందిన ఓ వ్యక్తి దళంలో చేరాగ వారి కుటుంబ సభ్యులను మెట్ పల్లి డీఎస్పీ రాములు కలిసి కౌన్సిలింగ్ ఇచ్చారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన అంబేద్కర్ కాలనీ చెందిన తిప్పిరి తిరుపతి అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాల క్రితం దళం లో చేరాడు. ఆదివారం తిరుపతి కుటుంబ సభ్యులను మెట్ పల్లి డీఎస్పీ రాములు తన సిబ్బందితో కలసి తిరుపతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం తిరుపతి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి దళంలో చేరిన తిరుపతి జన స్రవంతిలో కలిసి ఆనందమైన జీవితాన్ని గడపాలని కోరుతున్నామని మెట్ పల్లి డీఎస్పీ రాములు అన్నారు. ఆయన వెంట కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.